# సృష్టిలో చేదైనది

రాఘవేంద్ర



"సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ!" రేడియోలో శ్రావ్యంగా, సున్నితమైన ధ్వనితో వస్తోంది మధురగాయని బాలసరస్వతి పాట! వరండామీదున్న ఈజీచైర్‌లో వారబడి, తన్మయంగా వింటోంది రవణ. రవణకి పాటలు వినటం చాలా ఇష్టం. అందులో బాలసరస్వతి పాటలంటే మరీ ఇష్టం. రవణ పుట్టింట్లో పాతగ్రామఫోను ఉండేది. రవణ ఎదిగాక, బాలసరస్వతి రికార్డు విడుదల అయినా, అవగానే వెంటనే బజారుకు పోయి కొనేసేది. ఇంక ఖాళీవున్నప్పుడల్లా ఆ రికార్డులు వేసుకుని వింటూ కూర్చునేది! పెళ్లి అయినాక, భర్తగారి దగ్గర కరెంటు రేడియో వుంది! ఇందులో వక చిక్కుంది. మనకి కావల్సిన పాటలు కావల్సిన వేళల్లో వింటానికి వీలుండదు! వాళ్ళు ప్రసారం చేసిన పాటలే వచ్చినట్లు వినాలి! అల్లాగే వినేది రవణ. పని అంతా అయినాక, 'వివిధభారతి', సిలోన్ పెట్టుకు కూర్చొనేది. ఆ స్టేషన్లల్లో దండిగా పాటలువచ్చేవి. బాలసరస్వతి రికార్డు వచ్చినరోజున ఆమెకి సంక్రాంతికి పుట్టింటికి వెళ్లినంత ఆనందంగా వుండేది. పుట్టింటికి వెళ్లినప్పుడల్లా ఆమె తన పాత రికార్డులన్నీ వేసుకుని, కరువుతీరా వినేది!

సాయంకాలం అయిదు గంటలు దాటుతోంది. ఎండాకాలం సాయంకాలమేమో, ఎర్రని అరుణ కాంతులు, ఇంటిముంగిటవున్న పచ్చని పసిరికవంటా వింత అందంతో వెలిగించాయి! ఆహ్లాదకరంగా చల్లని గాలి వీస్తోంది! భర్త రామనాథం, గేటు తీయకుండానే రెండుసార్లు, స్కూటర్ 'హారన్ పీ,పీ' మనిపించాడు. తన్మయావస్థలో వున్న 'రవణ'కి స్కూటర్ ఇంజను చేస్తున్న "బర్రర" మన్న రొద విన్పించలేదు. అంచేత రవణ తన చిన్మయముద్రనించి తేరుకోలేదు.

"రవణా!" కేకేసాడు రామనాథం.

"వెలుగునీలపు మేడ విడిచిరానేరాడు!" పాట సాగుతూనే వుంది.

రవణ విరాగ్గా కళ్లు తెరిచింది. గేటు కావల భర్త! గభాలునలేచి గేటువద్దకి పరుగెత్తింది.

"సరోజ వస్తున్నదిట! ఉత్తరం వ్రాసింది. నేను స్టేషనుకి వెళ్లాలి! ఉత్తరం నిన్న ఇయ్యాల్సింది. ఇవ్వాళ ఇచ్చాడు పోస్టుమాన్! నువ్వు వంటలోకి సేమ్యాపాయసం కూడా చెయ్యి! 'రోజీ'కి పాయసం అంటే మహా ఇష్టం! కాస్త తూకంగా జీడిపప్పు, కిస్‌మిస్‌వేసి చేస్తావుకదూ! ఇదిగో ఉత్తరం!" అంటూ వో కవరు రవణకిచ్చి 'స్కూటర్'మీద తుర్రుమన్నాడు. రామనాథం.

"సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ!" అంటూ పల్లవిని మరోసారి ఆలపించి పాట ఆగింది. రేడియో ఆఫ్ చేసేసి వంటింట్లోకి వెళ్లింది. రెండు కుంపట్లూ, ఒక కిరోసిన్ స్టవ్ అంటించి అన్నం,పప్పు, పులుసూ మూడింటిమీదా పడేసి కత్తిపీటముందు కూర్చుని కూర తరుక్కోబోతూ, ఉత్తరం తెరిచింది. రామనాథం చాలాసార్లు సరోజ గురించి 'రవణ'కి చెప్పేడు. చిన్నప్పట్నించీ కలిసి చదువుకున్నారనీ, సరోజ చాలా అల్లరి చేసేదనీ, చాలా అందమయినదనీ, చెప్పేడు. అసలు సరోజనే, రామనాథం వివాహం చేసుకుందామనుకున్నాట్ట! కానివాళ్ల బాప్పమాతిలోపడి చస్తానని బెదిరించటంతో అవసపరంగా

"ఏం ప్రదర్శిస్తున్నారో?" అన్నాడు తీవరంగా రామనాథం.

"ఏతే పెడిపించావా లడేంటాయ్ రామం! ఆయన ఒంటిగా చేసిన లాంచే. మనం అప్పుడు పెళ్ళి చేయకుండా, కదలికపడ్డా, ముందు దారి చూపించింది! పేసరాడు, ఇంజనీరు భార్యగా, నిన్న అందాల అంపరంలో బొమ్మకి భర్తగా, హాస్టెల్లో ఫీడ్ చెస్తున్నామంటే, అది ఆవిడ పెట్టిన భిక్ష కదా! నేను ఆవిడకు కృతజ్ఞతగా, పేరు పెట్టుకోవాలని కొవటం తప్పా? ఏం ఎవరా?" అంది సరోజ.

"బాగుంది! ఆవిడ పేరు పద్మావతమ్మ గారు! బాగా, పద్మ అనో పద్మజ అనో పెట్టుకోండి!" అంది రవణ.

"ప్యాటర్నల్ గా! ఆలోచిస్తే? నేనింకా, ఏ లక్ష్మి సరస్వతో అనుకున్నాను." అంది సరోజ.

ఇద్దరూ విరగబడి నవ్వుకున్నారు. భోజనాలయ్యాక రామనాథానికి పనివున్నందని సాయంగా ఇంట్లో పడుకున్నారు, మెలుకువ రాగానే, సెకండ్ షో సినిమాకి వెళ్ళారు. తిరిగి వచ్చేసరికి రెండున్నర అయింది. పిల్ల ఉయ్యాలలో నిద్రపోతోంది పక్క తీసుకొని, ఇద్దరికి విస్తూ కబుర్లుతూ కూర్చుంది రవణ!

"కాస్సేపు పడుకోండి, ఆలస్యమైందా?" అంది సరోజ, తను పక్క వేసుకుంటూ.

"మీరు కాస్సేపు పడుకోండి. తెల్లారి ప్రయాణమవుతాను." అందిరవణ. పిల్ల పాయ్య లాటిందాకా పోగ వెళ్ళింతా క్రమ్ముకు పోయింది.

సరోజ హాట్యంగా అభ్యంతరం! తెల్లారలో కాలా కొత్త వయ్యిందేంటి?" అంది

"ఏమో! చెప్పలేదు దినాలకు పోయ్యే రోజులు గడిచిపోతున్నాయి" అంది రవణ. తెల్లారి కాఫీ ఫలహారాలు అయ్యాక స్నానం అదీ చేసి బయలు దేరింది సరోజ. తను కొనుక్కొచ్చిన పోగాయిలు చీర వుందని అని బొట్టు పెట్టి, ఇచ్చింది సరోజకి, రామనాథానికి అయిదు రూపాయలు ఇచ్చింది రవణ.

"ఇప్పుడెందుకు? ఏదేమైనా?" అంది సరోజ. "మా పిల్లకు బారసాల అయితే వెలోగా మీరు రావటం? తొలిసారి దాన్ని చూసి వెళ్ళిపోతారు తప్పకుండా ఇదే సమయం!" అంది రవణ.

"రామంకన్నా నీకే ఆరాటం రవణా! అప్పట్లో నేను ప్రేమ కున్నా చెప్పేవాడు. కాని ఒక్క సినిమాకన్నా, తీసుకెళ్ళిన పాపాన్ని పోలేదు" అంది సరోజ.

"మీరు వెళ్ళిపోతే నాకేపు నాకేమీ తోచదు. ఇల్లు చిన్నబోతుంది. వెళ్ళేప్పుడు తప్పకుండా రండి" అంది రవణ.

"తప్పక వస్తాను. మీరు మరాఠి ముచ్చటకు కొస్తుంటారేమో అనుకున్నాను. రామం కన్నా నీవాదే నుంచి స్నేహితులయి పోయారు. రామం మాదండి! మాకు వదినన్నా, మఖ్ఖిరా అన్నా ఔనూ" అంది సరోజ. సరోజ వెళ్ళిపోయాక,

"ఏం మాటకారో సరోజ అండి. ఎప్పుడూ ఇదే రాజీ!" అన్నాడు రామనాథం. "మనువు అయిన మనిషి" అంది రవణ!


నాలుగు నెల్లు గడిచాయి. సరోజకి పురుడు వచ్చినట్టు, ఆడపిల్ల కలిగినట్టు పద్మంటి అని పేరు పెట్టినట్టు ఉత్తరం వ్రాసింది. రవణ తన శుభాకాంక్షలు తెలుపుతూ, జాబు వ్రాసింది కూడా! రామనాథం, ఆ రోజు అయిదు గంటలకే ఇంటికి వచ్చాడు. వూళ్ళో కొత్త సినిమా ఏదో రిలీజ్ అయింది. సెకండ్ షోకి సీట్లు రిజర్వు చేయించుకుని, ఆ సంగతి రవణతో చెప్దామని వచ్చాడు. ముందు గదిలో, పెద్ద ట్రంకుపెట్టి, బెడ్డింగూ వున్నాయి. ఏవరో చుట్టాలు వచ్చారు కాబోల్సు అనుకుని,

"రవణా?" అని కేకవేశాడు. రవణ ఎదురు వచ్చింది. ముదురాకు పచ్చని రంగు చీరమీద, జరీ గడి, చుట్టూ దోసెడు వెడల్పు ఎర్రని అంచులో జరీ గీరలూ, ఎర్రటి కంచిపట్టు రవికా, లావుగా పొడుగ్గా వున్న జెడలో పచ్చగా నవ్వుతూన్న చామంతి పూల చెండూ, కళ్ళ నిండుగా కాటుక, నుదుట గుండ్రని తిలకం బొట్టూ, పచ్చని పసిమి ఛాయలో నిండైన మనిషైనా కళ్ళు చెదిరిపోయేలా మెరిసి పోతూన్న, దేవతా ప్రతిమలా వుంది రవణ! కొత్తగా, వింతగా, ఆశ్చర్యంగా, గ్రీకు పౌరాణిక శిల్పం ఎదురుగా వచ్చి నించున్నంతగా, జీవితంలో మొదటి సారి చూస్తున్నట్లుగా కళ్ళు విప్పార్చుకుని చూశాడు, రామనాథం. భర్త, దీర్ఘమైన చూపులకి రవణ కళ్ళు కలువరేకల్లా దించుకుంది.

సిగ్గుగా, మెల్లిగా, "అదేమిటి! అంతలా చూస్తున్నారు?" అంది. రామనాథం, ఆ పలకరింపుతో ఈ లోకంలో పడ్డాడు!

"ఏంలేదు! అన్నట్లు ఎవరు వచ్చారు? మీ అమ్మగారు వచ్చారా?" అన్నాడు. రవణ తల్లి వచ్చినప్పుడు, నాలుగయిదు కొత్త చీరలు తెచ్చి, అవి రోజు కొకటి చొప్పున కట్టుకుని, మురుస్తూ ఉండటం రవణ కలవాటు! అందుచేత రవణ తల్లి వచ్చిందేమో అనుకున్నాడు!

"మా అమ్మ రాలేదు. మా పక్కింటావిడ అబ్బాయికి ఈ ప్రక్కనున్న ఏ వూరికో ట్రాన్స్‌ఫర్ అయిందిట! మా అమ్మ నన్ను చూసి వెళ్ళమందిట! శ్రీని వాసరావు అందుకని వచ్చేడు. యస్. యస్. ఎల్. సి. దాకా కలిసి చదువుకొన్నాము. తర్వాత శ్రీను వాళ్ళ మామయ్యగారివూరిలో చదువుకొన్నాడు. మా వీధి పిల్లలమంతా సాయంకాలాలు మా పెరట్లో చేరి, తెగ అల్లరిచేస్తూ ఆడుకునేవాళ్ళం! మనిల్లు ఎంతటికి తెలిసేటుట. మీరే ఆఫీసులో పని చేస్తున్నారో అది తెలీదు. వెతుక్కుంటూ వచ్చేడు శ్రీను" అంది.




"తల్లాగా! ఏడీ అతను?" అన్నాడు రామనాథం.

"ఇప్పుడే బజారుకెళ్ళి తిరిగొస్తానని వెళ్ళేడు. హోటలుకి వెళ్ళిపోతానన్నాడు. నేను భోజనానికి వుండమన్నాను. మీరూ, అనుకోకుండా, పెందరాళే ఇంటికి వచ్చారు" అంది రవణ.

"కాఫీ వుందా?" అన్నాడు రామనాథం. సాధారణంగా మధ్యాహ్నమప్పుడు కాఫీ చేయదు రవణ. రామనాథం ఒంటిగంటకి వచ్చి భోజనం చేస్తాడు. సాయంకాలాలు ఫ్రెండ్సుతో హోటలుకి వెళ్ళి ఇంత తిని త్రాగి, సెకండ్‌షో వెళ్ళి ఏదో, ఎనిమిదీ అప్పుడొచ్చే ఇంటికి వస్తాడు. రవణ మధ్యాహ్నం కాఫీ త్రాగదు.

"ఆఁ కాఫీ డికాక్షన్ వుంది. శ్రీను వచ్చాడు కదా! కాఫీసెట్టి, బజ్జీలు చేశాను. రాత్రికి వంట కూడా అయిపోయింది. వంకాయ వేయించి, కొబ్బరి పెరుగుపచ్చడి చేశా, శ్రీనుకి అవి చాలా ఇష్టమనుకుని చేశాను. బజ్జీలు అంటే ప్రాణం శ్రీనుకి" అంటూ లోపలికివెళ్ళి, బంగారు దుంపల బజ్జీలూ కాఫీ తెచ్చి ఇచ్చింది రవణ. రామనాథం మంచంమీద కూర్చుని, ప్లేటు ఒళ్ళో పెట్టుకుని, ఒక బజ్జీ కొరికి,

"అబ్బ ఎచ్చె కారం వేశావు" అన్నాడు

"ఆ మాత్రం కారం లేకపోతే శ్రీను తినడండీ" అంది రవణ. "శ్రీను కోసరం చేసిన ఫలహారం శ్రీను రుచికి తగ్గట్టుగానే చేయాలి" అను కున్నాడు రామనాథం.

"నమస్కారం సార్!" అంటూ శ్రీనివాసరావు వచ్చేడు.

"నమస్తే! కూర్చోండి" అక్కడున్న కుర్చీ చూపించేడు. రామనాథం, ఫలహారం చేసి కాఫీ త్రాగేడు.

"ఆయనకి కూడా కాఫీ, ఫలహారం తెచ్చిపెట్టు" అన్నాడు. ఖాళీ ప్లేటూ, గ్లాసూ పట్టుకెళ్తూ రవణని.

"నా కిందాకే అయిపోయిందండీ ఇంక వద్దు" అన్నాడు శ్రీను. శ్రీనివాసరావుకేసి చూశాడు రామనాథం. తెల్లగా, పొడుగ్గా వున్నాడు. నవ్వుతూన్న కళ్ళు, అమాయకంగా వున్నాడు.

"మీ ఇల్లు వెతుక్కోలేక చచ్చాననుకోండి! మిమ్మల్ని సరిగా గుర్తుపట్టలేను! మీరే ఆఫీసులో పని చేస్తున్నారో తెలీదు! మా రవణ ఇల్లు ఎక్కడంటే ఎవళ్ళు చెప్తారు? ఈ మహాపట్నంలో ఒంటిగంటకి ట్రెయిన్ దిగినవాణ్ణి, నాలుగ్గంటల దాకా, ఇంటిని వెతుక్కోవటంతోనే సరిపోయింది. మీ పెళ్ళిలో జరిగిన గమ్మత్తు మీకు జ్ఞాపకం వుందా? నా కింకా జ్ఞాపకముంది. తలుచుకున్నప్పుడల్లా, పొట్ట చెక్కలయ్యేలా నవ్వు వస్తూ వుంటుంది" అన్నాడు శ్రీను. రవణ కూడా వచ్చి అక్కడున్న ఇంకో కుర్చీలో కూర్చుంది. రవణ వేపు చూశాడు రామనాథం. అపూర్వమైన సంతోషంతో చెంపలు మెరిసిపోతూంటే స్నిగ్ధం లావణ్యమూర్తిలా వుంది రవణ. రెండేళ్ళ తన సంసార జీవితంలో రవణ ఇంతలా, సంతోషంతో నిండిపోయి వుంటం రామనాథంకి గుర్తులేదు రాలేదంటే నమయంలో.

"ఏమిటా గమ్మత్తు?" అన్నాడు రామనాథం.

"అదా! చెబ్తానుండండి. అబ్బ తల్చుకుంటే నా కిప్పటికీ నవ్వు ఆగటం లేదు. అదే! మా పెళ్లిలో ఏం జరిగిందంటే, మా రవణకి తలంబ్రాలు మా నెత్తిమీద గబగబా పోయటానికి చేతులందటం లేదు. పుడుండీ సగం శరీరం లేచి ప్రయాస అయిపోయింది. అంచేత ఏం చేసిందంటే పళ్లెమంతా ఎత్తి పట్టుకుని, నించుని, ఒక్కమారు మా నెత్తిమీద ఒంపేసింది. అనుకోని ఈ హఠాత్సంఘటనకి మీరు పరధ్యానంగా ఉన్నారేమో, ఉలిక్కిపడి లేచి నిలబడిపోయారు. పందిరంతా గొల్లుమనినవ్వులతో నిండిపోయింది" అన్నాడు శ్రీను.

"దానిక్కారణం ఏమిటో తెలుసాండీ! తలంబ్రాలు ఎవ రెన్నిసార్లు ఎక్కువ పోస్తే వాళ్లకి పది రూపాయలు ఇస్తానని అన్నాడు ఈ పెద్ద మనిషి. ఇప్పుడు ఎక్కిరించుతావెందుకు మరి" అంది తల వూగిస్తూ రవణ. పదేళ్ల పిల్లలా అయ్యింది రవణ. రామనాధం మనస్సులో ఏదో చిన్న ముల్లు గుచ్చుకున్నట్లు అయ్యింది.

"ఇప్పుడు ఇలా వుంది కానీ రవణ చిన్నప్పు డెలా వుండేదనుకున్నారు? సన్నగా చీపురు పుల్లలా వుండేది. నెల్లాళ్లకసారి జ్వరం వచ్చేది, పదిహేను రోజులుండేది! వాళ్లమ్మగారు హడిలిపోయి వెంకటేశ్వరస్వామికి తల నీలాలు మొక్కుకునేవారు. పది పన్నెండేళ్లు వచ్చినా, రవణకి నెత్తిమీద అంగుళం పొడుగు వెంట్రుకలే వుండేవి! మా ఎదురింటిలో ఇంకో రవణ వుండేది. ఆ అమ్మాయికి చిన్న పిలకజెడ వుండేది. ఆనుమాలుకి, తన్ని "బోడి రవణా" అనీ, ఆ పిల్లని, "పిలక రవణా" అనీ వాళ్ళం అప్పుడు మా రవణ, ఏం చేసేదంటే, వాళ్లమ్మగారు బంగాళాదుంపలు బజ్జీలు చేసినప్పుడల్లా, నాకిన్ని కాగితంలో పొట్లాంకట్టి తెచ్చేది "వరే శీనూ, నన్ను బోడి రవణా, అని పిలవ్వద్దని అందరితో చెప్పవురా?" అని బ్రతిమాలేది. అల్లాగే, అనేవాడ్ని! ఆ బజ్జీలు తింటం పూర్తి అయే దాకా, ఎవ్వర్నీ అల్లా అననిచ్చేవాడ్ని కాదు! తర్వాత మామూలే! మాపిల్ల గాంగుకి, నేనే రింగ్‌లీడర్‌గా వుండేవాణ్ణిలెండి! అంచేత లంచాలన్నీ నాకే ఒచ్చేవి" అన్నాడు శీను.

# సృష్టిలో చెల్లనిది

"చాల్లెద్దూ. గొప్ప!" ముద్దుగా అంది రవణ.

"ఇప్పుడే అల్లా బయటికి పోయొస్తా రవణా" అంటూ లేచాడు రామనాధం. భర్త వేపు విస్మయంగా చూసింది రవణ.

"నేనూ వస్తానండి! అన్నట్లు రవణా నా ధోరణిలో చెప్పటం మర్చిపోయాను. హోటలులో, మా కొల్లీగ్ ఒకడు తగిలాడు. అతను ఈ పూట లాస్ట్ బస్సుకి వెళ్తున్నాడట. నేనూ అతనితోపాటే వెళ్తాను. రేపు పుదయం, తిరిగి ఇల్లూ, అదీ వెతుక్కొవచ్చు" అన్నాడు శ్రీను.

"ఇదేంటోయ్ భోజనం చేయవా? వంటంతా రెడీ చేసేసాను. ఈ పూటకి వుంటానంటివిగా?" అంది ఆదుర్దాగా రవణ. వుండమని చెప్తమన్నట్లు భర్తకేసి ప్రాధేయతగా చూసింది. రామనాధం తనకి పట్టనట్లు వూరుకున్నాడు. శ్రీను అది గ్రహించి చిన్నగా నవ్వుకున్నాడు. "నాకు నీ దగ్గర కొత్తా రవణా వెళ్లదిముకూ, ముఖం చెలిని వూరు తోడు దొరికినప్పుడే వెళ్తే ఏ ఇబ్బందీ వుండదు. తెల్లారి బిగిణా, అదీ క్కడపెట్టాలో చూసుకుందికి తీరుబడిగా వుంటుంది మీరిద్దరూ సరదాగా ఎప్పుడయినా శని, ఆదివారాలు రండి స్కూటరుందిగా? బస్సు చార్జి రూపాయిపావులాట! అంటే వో ఇరువయి మైళ్లుంటుంది అనుకుంటాను. ఒక గంటలో వచ్చెయొచ్చును. తప్పకరండి రామంగారూ!" అన్నాడు శ్రీను.

"వో! యస్! తప్పక వస్తాము" అన్నాడు రామనాధం. శ్రీనివాసరావు వెళ్లిపోయేక,

"అతను స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాక మేనమామగారి వూరెందుకు వెళ్లిపోయాడు?" అన్నాడు రామనాధం.

"వాళ్లు ఇతనికి పై చదువులు చెప్పించారు. పిల్లనిచ్చి పెళ్లి చేసారు. శ్రీనుకి అంత ఆస్తిపాస్తులేమీ లేవు! రెక్కలే ఆధారం! మీరుండమంటే వుండును ఈపూట" అంది రవణ. శ్రీనుకి ఆస్తి లేదు. అందుకనే వీళ్ళిద్దరికీ పెళ్లి చేయలేదు!—

అనుకున్నాడు రామనాధం. అతనికి మబ్బుతెర విడినట్లయ్యింది.

"ఏం? శ్రీను వెళ్లిపోతే బెంగగా వుందా?" హేళనగా అన్నాడు రామనాధం!

దెబ్బతిన్న పావురంలా గిలగిల్లాడి పోయింది రవణ! పాలిపోయిన రవణ ముఖం చూసేసరికి రామనాధానికి ఇంకా అనుమానంతో వళ్లు మండింది!

"ఏం? పాపం! ఇందాకటి తళతళంతా ఏమయిపోయింది? 'పండుగనాడూ పాత మొగుడేనా?' అందట నీలాంటి ఇల్లాలు! ఆ నవ్వులూ, ఆ కులుకులూ, ఆ సింగారం అంతా పెరిగిపోయిందా? మీ అమ్మగారికి మటుకు బుద్ధుండక్కరలేదా? పెళ్ళయిపోయి సంసారం చేసుకుంటూన్న ఆడదానింటికి చెట్టంత మగాడ్ని చూసిరమ్మని పంపటమేమిటి? అదేదో సినిమాల్లోలా, ఇద్దరూ కూర్చుని, చిన్ననాటి మమతలూ, మనసులూ, అంటూ వలబోసుకోవటమేమిటో? అతనికి మటుకు సిగ్గుండక్కర్లేదా? సంసారి అయిన స్త్రీతో గంటలకొద్దీ భాతాఖాని వేయటమేమిటి? ఇల్లాంట వళ్లింటికి వెళ్తే వాళ్ల పెళ్లాల్ని ఏడు పరదాల్లోకి కుక్కులారు. మనిళ్లకి వచ్చి ఎక్కడలేని కలుపుగోరుతనాలూ వెలగబెడ్తారు. అక్కడికి వాళ్లభార్యలు మహాపతివ్రతలైనట్లూ, పరపురుషుని చూస్తే నిలువునా వణికి పోయేట్లూ, ఎదుటివాళ్ల పెళ్లాలు నవనాగరిక విలాసిన్లు అయిపోయినట్లూ ప్రవర్తించే ఇలాంటి హుషారు రకాల్ని చాలామందిని ఎరుగుదుము" అంటూ చెడామడా చెరిగిపారేసి బయటికి వెళ్లిపోయాడు రామనాధం!

రవణ నిర్ఘాంతపోయింది! చిన్ననాటి స్నేహితుల్ని చూట్టానికి రావడం తప్పా? ఇంకా నయం! ఆ సంతోషంలో ఆచీర "శ్రీను" కొనితెచ్చాడని చెప్పలేదు! చెప్తే, ఇంకా ఎన్ని అందురో! "సరోజ" ప్రేమించుకున్నామని పబ్లిగ్గా చెప్పుకున్నా, సరోజ వస్తే తనల్లాగే ప్రవర్తించిందా! చిన్నప్పుడు కలిసి మెలిసి తిరిగి ఆడుకున్నారు తప్ప, అంతకుమించి తామిరువురిమధ్య ఎల్లాంటి ప్రేమలూ గీమలూ లేవే! ఇద్దరూ పెళ్లిళ్లు చేసుకున్నారు. సుఖంగా సంసారాలు చేసుకుంటున్నారు. "నాకు చీర ఎందుకు శ్రీనూ!" అంటే "అవున్లే ఇప్పుడు అల్లాగే అంటావు! పెద్దదానివయి పోయావు! మా అక్క దగ్గరికెళ్లితే వుట్టి చేతుల్తో వెళ్తానా రవణా! అల్లానే నీకూ తెచ్చాను! పుచ్చుకుని కట్టుకుంటే కాని ఒప్పుకోను." అని బలవంతం పెట్టాడు! అదీ నిజమే! తన తమ్ముడుకూడా చీర లేకుండా ఎప్పుడూ రాడు! అంచేత పుచ్చుకుని కట్టుకుంది! "నీ పెళ్లికి నాకింకా అర్జనలేదూ రవణా ఇప్పుడు ఆర్జనపరుణ్ణయినాను. ఈ చీర నీ పెళ్లికానుక" అన్నాడు, పిచ్చి శ్రీను. రవణ కళ్లమ్మట నీళ్లు కారాయి! కాటుకంతా కరిగి, కళ్లచుట్టూ చింతాకంత వెడల్పు అయింది! ఎక్కడన్నో బాల సరస్వతి తీయని గొంతు, "సృష్టిలో తీయనిదీ స్నేహమే నోయీ!" అని సుస్వరాన్ని పాడింది! అది విన్న రవణ,

"కాదు. కాదు! సృష్టిలో చెల్లనిది, స్నేహమే నోయీ!" అని వ్రాయాల్సింది. అనుభవ శూన్యంగా వ్రాసారా కవి!" అనుకొని బెంగగా నిట్టూర్చింది—

